ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ సరికొత్త అవకాశాలతో, ఆవిష్కరణలతో స్వయం సంవృద్ధి దిశగా నూతన ఆకాంక్షలతో మార్పు జరిగిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న చెప్పారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న న్యూఢిల్లీలో సాయుధ బలగాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసులకు శౌర్య పురస్కారాలను ప్రదానం చేశారు.
3. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పది సంవత్సరాల అమలును పురస్కరించుకుని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు నుంచి దేశ వ్యాప్తంగా వేడుకలను జరుపుతుంది.
4. విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 10 లక్షల పరిహారాన్ని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించారు.

---------------------------

**VAISHNAW-INTERVIEW**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సరికొత్త అవకాశాలతో, ఆవిష్కరణలతో స్వయం సంవృద్ధి దిశగా నూతన ఆకాంక్షలతో మార్పు జరిగిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న చెప్పారు. న్యూఢిల్లీలో ఒక న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వైష్ణవ్ మాట్లాడుతూ.... పౌర కేంద్రీకృత పాలన దిశగా భవిష్యత్ కు ఈ పుష్కర కాలం ప్రతీక అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ 12

సంవత్సరాల కాలంలో అనేక పరివర్తనలకు సాక్ష్యంగా నిలిచిందని చెబుతూ పేదలు, అణగారిన వర్గాల సంక్షేమంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు.

**BYTE-ASHWINI VAISHNAW**

ఆత్మ నిర్భర భారత్ ద్వారా ఎలక్ట్రానిక్స్ రంగంలో గణనీయమైన విజయాన్ని సాధించామని చెప్పారు. ఎలక్ట్రానికి వస్తువుల ఉత్పత్తి 6 రెట్లు పెరిగిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

-------------------------

**REV. PREZ- GALLANTARY AWARDS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న న్యూఢిల్లీలో సాయుధ బలగాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసులకు శౌర్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఉన్నతాధికారులు సాయుధ బలగాలు హాజరయ్యారు.

ఏడు కీర్తిచక్ర, 15 వీరచక్ర, 29 శౌర్య చక్ర పురస్కారాలను రాష్ట్రపతి ఈ సందర్భంగా అందించారు. నక్సల్స్ నిర్మూలన కార్యక్రమాల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఛత్తీస్ గడ్ కు చెందిన ఇన్ స్పెక్టర్ లక్ష్మణ్ కెవత్, ఇన్ స్పెక్టర్ రామేశ్వర్ ప్రసాద్ దేశ్ ముఖ్ లకు శౌర్య చక్ర ప్రదానం చేశారు. అరుణాచల్ ప్రదేశ్ లో  చొరబాటుదారులను ప్రతిఘటించిన మేజర్ ఆదిత్య ప్రతాప్ సింగ్ కు శౌర్య చక్ర ప్రదానం చేశారు. జమ్మూ కశ్మీర్ లో ప్రమాదకర ఉగ్రవాదులను పట్టుకునేందుకు తీవ్రగాయలైనప్పటికి కృషి చేసిన ల్యాన్స్ నాయక్ మీనాచి సుందరంకు, గగన్ యాన్ మిషన్ కార్యక్రమంలో పాల్గొన్న కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ కు కీర్తి చక్ర ప్రదానం చేశారు. జమ్మూ కశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దులో ప్రాణాలు కోల్పోయిన బీఎస్ఎఫ్

సబ్ ఇన్ స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ చింగాకంలకు మరణానంతరం వీరచక్ర ప్రదానం చేశారు.

**NSD**

------------------------

**NADDA - PM MATRITVA ABHIYAN**

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ PMSMA పది సంవత్సరాల అమలును పురస్కరించుకుని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు నుంచి దేశ వ్యాప్తంగా వేడుకలను జరుపుతుంది. న్యూఢిల్లీలో పది సంవత్సరాల PMSMA – ఒక దశాబ్ద రక్షన ఇతివృత్తంగా జరగే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ రోజు ప్రారంభిస్తారు. గర్భిణీలకు ఆరోగ్యం, రక్షణ  అందించేందుకు PMSMA కార్యక్రమాన్ని రూపొందించారు. 2016 జూన్ 9న గర్భిణీ స్త్రీలకు ఉచితంగా నిశ్చయమైన సమగ్రమైన నాణ్యమైన ప్రసవపూర్వ సంరక్షణ సేవలను అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ  కార్యక్రమం ద్వారా అందిస్తున్న 9 ఉచిత సేవలను గర్భిణీ స్త్రీలు వారి కుటుంబాలు అందుకునే విదంగా ప్రోత్సహించేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలను జరుపుతారు. ఈ సందర్భానికి గుర్తిగా ఒక ప్రత్యేక 75 రూపాయల నాణెన్ని, ఐదు రూపాయల పోస్టల్ స్టాంప్ ను విడుదల చేస్తారు.

**NSD**

------------------------

**REV. KUMARSWAMY-VISHAKHAPATNAM**

విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి H..D కుమారస్వామి, పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు నిన్న రాత్రి సందర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 10 లక్షల పరిహారాన్ని కుమారస్వామి ప్రకటించారు . ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు టౌన్ షిప్ లోనే నివాసం కొనసాగించవచ్చునని , వారి పిల్లలకు

ఉచిత విద్య అందిస్తామని ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖపట్నం కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రమాదం పై సమీక్ష నిర్వహించారు. ఇదిలా ఉండగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ప్రమాదం జరగడానికి కల కారణాలపై విచారణ చేపట్టింది. బోకోరో ఉక్కు పరిశ్రమ ఇంచార్జ్ డైరక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు బయట సభ్యులతో విచారణ బృందాన్ని ఏర్పరిచింది. కాగా నిన్న సాయంత్రం ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కు చెందిన విశాఖ ఉక్కు పరిశ్రమ లో జరిగిన ఘోర ప్రమాదంలో 8 మంది మరణించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.మొత్తం 6 గురు  గాయపడ్డారు. కాస్టింగ్ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు స్లైడ్ గేట్ దగ్గర ఒక్కసారి పేలుడు సంభవించిందని దీంతో పై కప్పు వైపు పెద్ద ఎత్తున అగ్ని గోళాలు వ్యాపించాయని కేంద్ర ఉక్కు మంత్రి తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ అగ్ని ప్రమాదం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు 2 లక్షలు, గాయపడ్డవారికి 50 వేల చొప్పున ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి నరేంద్ర మోది ప్రకటించారు. స్థానిక అధికారులు అన్ని రకాల సహాయక చర్యలు అందించాలని కోరారు.

**NSD**

**------------------------**

**MORN. GOYAL-PHARMA**

ఆవిష్కరణలు ప్రపంచ బాగస్వామ్యం, అంతర్జాతీయ మార్కెట్  విస్తరణ వల్ల భారత ఫార్మా సుటికల్ పరిశ్రమ రాబోయే 5 సంవత్సరాలలో రెట్టింపు కానుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.  నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఫార్మా సుటికల్ రంగ అంతర్జాతీయ కార్యక్రమంలో గోయల్ నిన్న పాల్గొన్నారు. మన దేశం ఇటీవల 50 దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని తద్వారా అంతర్జాతీయ మార్కెట్ లో మన ఫార్మా సుటికల్ పరిశ్రమ మరింత విస్తృతి చెందుతుందని చెప్పారు. జనరిక్ మందుల విషయంలో సాంప్రదాయాలను కాదని పరిశోధన ఆవిష్కరణలు అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీపై

భారత్ దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రపంచ వ్యాక్సిన్ ఉత్పత్తిలో మన దేశం గణనీయ వాటా కలిగి ఉందని అమెరికా వెలుపల FDA ఆమోదిత తయారీ కేంద్రాలు మన దేశంలో ఉన్నాయని గోయల్ చెప్పారు.

**NSD**

------------------------

**INTER MINISTERIAL BRIEFING**

పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ముడి చమురు, ఎల్‌పిజి, సహజ వాయువు సరఫరా స్థిరంగా ఉందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో ఆ శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ ఖనూజా మాట్లాడుతూ...

బైట్ - ప్రవీణ్ ఖనూజా

రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అపర్ణా శర్మ మీడియాతో మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఎరువుల మొత్తం నిల్వల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కోసం ఎరువుల అవసరాన్ని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ 380 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉన్నట్లు తిరిగి అంచనా వేసిందని ఆమె చెప్పారు.

**NSD**

------------------------

**SHAH- LPMS SYSTEM LAUNCH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ల్యాండ్ పోర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ **LPMS**ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో సరిహద్దుల నిర్వహణ సరిహద్దుల ఆవరణ నుంచి వాణిజ్యం, ప్రయాణికుల రాకపోకల సామర్థ్యం, భద్రత, పారదర్శకత పెంపొందించే లక్ష్యంతో  ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో

భూమార్గ ఓడరేవుల కార్యకలాపాలను ఒకే వ్యవస్థగా ఏకీకృతం చేసేందుకు ఒక డిజిటల్ వేదికగా **LPMS** ఉండనుందని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఆదునిక, సాంకేతిక ఆదారిత, సరిహద్దు నిర్వహణ వ్యవస్థ దిశగా మన దేశం చేస్తున్న ప్రయాణంలో **LPMS** ప్రారంభం ఒక మైలురాయి అని ఆయన తెలిపారు.

**NSD**

**-------------------------**

**MORN. GOYAL - ASSAM LITCHI EXPORT**

భౌగోలిక గుర్తింపుతో కూడిన అస్సాం తేజ్ పూర్ లిచి అంతర్జాతీయ విపణికి చేరుకుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. తేజ్ పూర్ లిచి మొట్టమొదటి ఎగుమతి ఓడ దుబాయ్ కు చేరుకుసేందుకు బయలుదేరిందని వ్యవసాయ ఆహార పదార్థాల ఎగుమతి అభివృద్ధి, ఆథారిటీ సహకారంతో ఈ ఎగుమతులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

**NSD**

**-------------------------**

**SANJIO EP-I 08.06.2026**
**VAISHNAW-INTERVIEW**

Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw today said that as India marks 12 years of Prime Minister Narendra Modi led Government, it also marks a period where India has transformed into an aspirational nation driven by opportunity, innovation and self belief. Mr Vaishnaw made these remarks in an interview with a news agency in New Delhi. He added that that this period symbolises a shift towards a citizen-centric governance model with a clear future.

**BYTE-ASHWINI VAISHNAW**

The Minister noted that over the last 12 years India has witnessed many transformations. He highlighted that the core of these changes is the

welfare of the poor and downtrodden.

**BYTE-ASHWINI VAISHNAW**

The Minister also highlighted the success of Atmanirbhar Bharat, especially in the sector of electronics production. He noted that the Government is developing a complete manufacturing ecosystem for electronics goods in the country. Mr Vaishnaw said that the production of electronic goods has increased 6 times from 1.9 lakh crore rupees in 2014-15 to 12 lakh crore rupees in 2024-25. He further added that the export of electronic goods has increased eight-fold from 38 thousand crore rupees in 2014-15 to 3.3 lakh crore rupees in 2024-25. Mr Vaishnaw also highlighted that India has emerged as an export hub for mobile phones, which saw an increase of 127 times from 15 hundred crore rupees in 2014-15 to 2 lakh crore rupees in 2024-25.

**BYTE-ASHWINI VAISHNAW**

**<<<>>> SAKLEN/ 2016**

**SANJIO EP I 08.06.26**

**REV. PREZ- GALLANTARY AWARDS (WITH V/C)**

President Droupadi Murmu conferred Gallantry Awards to the personnel of the Armed Forces, Central Armed Police Forces, and State and Union Territory Police during the Defence Investiture Ceremony at Rashtrapati Bhawan this evening. Vice President C P Radhaskrishnan, Prime Minister Narendra Modi, Defence Minister Rajnath Singh along with other Union Ministers and senior officials of armed forces were also present on the occasion. A Report -

***The President conferred seven Kirti Chakras, 15 Vir Chakras and 29 Shaurya Chakras to the personnel of the Defence Forces, Central Armed Police Forces and State and Union Territory Police during the Ceremony. Inspector Laxman Kewat and Inspector Rameswar Prasad Deshmukh of Chhatisgarh Police were honoured with Shaurya Chakra for their exceptional courage during anti-naxal operations in the state. Major Aditya Pratap Singh was given Shaurya Chakra for exceptional bravery in foiling a major attack by insurgents in Arunachal Pradesh. Lance Naik***

***Meenatchi Sundaram A was awarded Kirti Chakra for his indomitable spirit and exceptional bravery, wherein despite being severely injured, he neutralised one hardcore terrorist in Jammu and Kashmir. One of the four Gaganyatris chosen for India's maiden Human Space Flight Mission Gaganyaan, Group Captain Prasanth Balakrishnan Nair was awarded Kirti Chakra for his indomitable spirit and bravery. Sub Inspector Md Imteyaj along with Constable Deepak Chingakham of BSF who laid down life in the line of duty at the International Border in Jammu were awarded Vir Chakra posthumously. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.***

**<><>ANUPAM/SHIVANG/PRIYA/2016**

**TRIPTI MP-I**
**09.06.2026**

**MORN. GOYAL - ASSAM LITCHI EXPORT**

Union Commerce and Industry Minister Piyush Goyal has said Assam's renowned GI-tagged Tezpur litchi is reaching international markets. He said, the first export shipment of Tezpur litchi departed for Dubai with the support of Agricultural and Processed Food Products Export Development Authority, APEDA.

In a social media post, Mr. Goyal stated that the initiative will give the region's litchi global recognition, help farmers secure better prices, and create new opportunities for agricultural products from Northeast India.

**<<>> ANUPAM/ROHAN/0550**

**TRIPTI MP-I**
**09.06.2026**

**NADDA - PM MATRITVA ABHIYAN**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda will launch nationwide celebrations to commemorate "10 Years of PMSMA – A Decade of Care", in New Delhi today. The campaign marks completion of ten years of successful implementation of the Pradhan Mantri Surakshit Matritva Abhiyan. One of Government's flagship initiatives, PMSMA is aimed at ensuring safe pregnancy and healthy motherhood.

Prime Minister Narendra Modi had launched the scheme on 9th June,

2016 to provide assured, comprehensive, and quality antenatal care services free of cost to all pregnant women. As part of the celebrations, awareness and outreach activities will be organized across States and Union Territories to encourage pregnant women and their families to avail the nine assured free services available under the scheme. On the occasion, a special 75 rupees Commemorative Coin and a five rupees Postal Stamp will also be released.

**<><>CB/ DIPENDRA/0533**

**TRIPTI MP-I**
**09.06.2026**

**REV. KUMARSWAMY-VISHAKHAPATNAM**

Union Steel Minister H. D. Kumaraswamy and Civil Aviation Minister Rammohan Naidu visited the Visakhapatnam Steel Plant accident site last night. Mr Kumaraswamy **announced compensation of 25 lakh rupees for next of the kins of the deceased and 10 lakh rupees for those injured.** He also announced that the families of those who lost their lives, will be allowed to stay in the township houses allotted to them. Mr Kumaraswamy announced free education for all their children.

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu reviewed the situation with the state Chief Secretary, Visakhapatnam District Collector and other officials.

Meanwhile, Rashtriya Ispat Nigam Limited has initiated an investigation into the accident. In addition, a three-member external inquiry committee, headed by the Director-in-Charge of the Bokaro Steel Plant of Steel Authority of India Limited, has been assigned to probe the incident.

Eight people were killed in the fire accident at the Visakhapatnam Steel Plant of Rashtriya Ispat Nigam Limited last evening. Six people were injured with the condition of two being critical. The Union Ministry of Steel said, the accident occurred during casting operations when a sudden and severe explosion took place before the slide gate was opened to pour molten steel into the tundish. Following the explosion, a massive ball of fire rose to the ceiling.

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in the fire incident in Visakhapatnam. President Murmu extended her condolences to the families of those who lost their lives in the accident.

Vice President C P Radhakrishnan prayed for the strength and courage to the bereaved families and wished for the speedy recovery of those injured.

Prime Minister Modi has announced an ex-gratia of two lakh rupees for the next of kin of each of the deceased and fifty thousand rupees for the injured from the Prime Minister's National Relief Fund. He noted that the local authorities are providing all possible assistance to those affected.

**<<>>CB/ TWITTER/ 0547**

**TRIPTI::ANJALI MP-I**

**09.06.2026**

**SHAH- LPMS SYSTEM LAUNCH**

Union Home Minister Amit Shah will launch the Land Port Management System, LPMS in New Delhi today. This initiative reflects the government's commitment to smart border management, aiming to enhance efficiency, transparency, and security in cross-border trade and passenger movement through technology-driven solutions. More from our correspondent:

**(VC-SHIVANG)**

***The Ministry of Home Affairs said the launch of Land Portal Management System will be a landmark step in India's move towards a modern, technology-enabled border management system. It added that the platform aligns with the goal of strengthening trade facilitation, connectivity, national security, and the vision of Viksit Bharat by 2047. LPMS is a digital platform designed to integrate operations across land ports into a unified system. It will enable secure, real-time exchange of logistics and regulatory information, bringing land ports on a par with digital systems already in place at airports and seaports.***

***The system will also provide end-to-end digital workflows for cargo and passenger processing, including slot booking, payments, tracking, and single-window clearances, while improving coordination among government agencies and private operators. On the occasion, the Home Minister will also inaugurate newly developed stakeholder accommodation facilities at Dawki in Meghalaya and Srimantapur Land Port in Tripura,***

***<u>strengthening infrastructure support for border management and personnel. SHIVANG MISRA, AKASHAVNI NEWS, DELHI.</u>***

**CB/SHIVANG/ANUPAM/0423**

**TRIPTI MP-I**

**09.06.2026**

**MORN. GOYAL-PHARMA**

Union Commerce and Industry Minister Piyush Goyal has said, India's pharmaceutical industry is projected to double in size over the next five years, driven by innovation, global partnerships, and expanding international market access.

Mr. Goyal said this while addressing the Global Ambassador Meet on the Pharmaceutical Sector and the Curtain Raiser Ceremony of the Global Drug Regulators Conclave and International Exhibition of Pharma and Healthcare in New Delhi yesterday. He noted that India has signed nine Free Trade Agreements in recent years and now has trade agreements covering more than 50 countries, providing preferential market access across most of the developed world. The Union Minister stated that India is moving beyond its traditional strength in generic medicines to increasingly focus on research, innovation, and high-value pharmaceutical products. He highlighted India's emergence as a trusted global healthcare partner, boasting the highest number of US FDA-approved pharmaceutical manufacturing facilities outside the United States and a significant share in global vaccine production.

**(BYTE-PIYUSH GOYAL)**

The Commerce Minister emphasized India's commitment to providing affordable healthcare solutions, preventing profiteering, and ensuring equitable distribution of essential medical products. He expressed hope that India's pharmaceutical sector will play an increasingly vital role in shaping the future of global healthcare and delivering affordable medicines to millions worldwide.

**(BYTE-PIYUSH GOYAL)**

**<<<>>>CB/ ADITYA/ANUPAM/0557**